RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి215 పేజీలు 04 బుధవారం21జనవరి2026



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు
# 262 కోట్లు విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా 23 వేల మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంగళవారం రూ. 262.51 కోట్లు విడుదల చేసినట్టు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.మొత్తాన్ని ఆధార్ నంబరు ఆధారంగా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈవారం చేసిన చెల్లింపుల్లో బేస్‌మెంట్ స్థాయి నిర్మాణపు పనులను పూర్తి చేసిన లబ్ధిదారులు 2763 మంది, గోడలు-శ్లాబ్ కట్టడాల స్థాయి దాటిన వారు 20,186 మంది ఉన్నారని తెలిపారు.

# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా (ఫెర్టిలైజర్) యాప్ పై కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా యాప్ పై రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తేవాలని అధికారులను ఆదేశించారు

## మళ్లీ విచారణకు
# పిలుస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావు విచారణపై సిట్ చీఫ్ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు.కుమారుడి విమాన ప్రయాణం నేపథ్యంలో విచారణను సిట్ ముందుగానే ముగించిందన్నారు. సాక్షులను ప్రభావితం చేయొద్దని హరీశ్ రావుకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని సిట్ స్పష్టం చేసిందన్నారు.ఈ విచారణ కేవలం ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించింది మాత్రమే అని సజ్జనార్ తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి విచారణ జరిపినట్టు వస్తున్న వార్తలు అవాస్తవం అని చెప్పారు. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.



## అధికారులు రిటైరైనా
# వదిలి పెట్టం



మన సాక్షి గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పాల్గొన్న అధికారుల ను రిటైర్ అయిన తర్వాత కూడా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.మాజీ మంత్రి కేటీఆర్.. సీఎం రేవంత్ పై కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రజా సమస్యలు పరిష్కరించక పోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

# సమస్య వస్తే ఇంటివద్దకే పోలీసులు...

మన సాక్షి గొంతుక డెస్క్ బాధితులకు అండగా నిలబడేందుకు ఇటువంటి నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ పోలీసు శాఖ నిర్ణయం తీసుకుంది. ఇకపై పోలీస్ స్టేషన్ కు వచ్చిఫిర్యాదుచేయడానికి భయపడే వారు ఎవరైనా ఫోన్ చేస్తే చాలు వెంటనే పోలీసులు మీ ఇంటికే వచ్చి ఫిర్యాదులను నమోదు చేసుకుంటారని, తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తారని తెలంగాణ పోలీసు శాఖ వెల్లడించింది.దీనివల్ల బాధితులకు మానసిక ధైర్యం కలగడమే కాకుండా, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్లకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. ఈ కొత్త విధానం వల్ల పోలీసు వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.



## రెండు కోట్ల ఆస్తి దానం
# చేసిన దంపతులు



మన సాక్షి గొంతుక డెస్క్ నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, జయదుర్గం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. సంతానం లేని బొచ్చు పెద్ద వీరభద్రుడు, వెంకటేశ్వరమ్మ దంపతులు తమకు చెందిన సుమారు రూ.2 కోట్ల విలువైన ఆస్తిని మాధవరం రామాలయానికి విరాళంగా అందజేశారు.

మన సాక్షి గొంతుక

బుధవారం21జనవరి2026

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం...





(మన సాక్షి గొంతుక ) జనవరి 20,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామ పంచాయితీలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ద్వారా నిర్మించిన ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి మంగళవారం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారుడు సాక్షి దినపత్రిక విలేకరి రెడ్డి మహేష్ కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుంది అని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రతా గౌరవం లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏ ఈ ఉదయ్ కిరణ్, ఏ ఈ ఉదయ్ కుమార్, స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నార్డ్డి మహేష్ కుటుంబ సభ్యులను అభినందించిన దోసపాటిమల్లెలమడుగు గ్రామ పంచాయితీ కీ చెందిన రిపోర్టర్ రెడ్డి మహేష్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశానికి హాజరై వారి కుటుంబ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి దంపతులకు నూతన వస్త్రాలను అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు.

## డైరీని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ..



(గోదావరిఖని పట్టణం) (మన సాక్షి గొంతుక )పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం కార్పొరేషన్ (స్థానిక సంస్థల) కమిషనర్ జె. అరుణ శ్రీ "ఇది మన హక్కు" సమాచార పత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ మరియు డైరీని ఘనంగా ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో సమాచార పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే దిశగా "ఇది మన హక్కు" పత్రిక చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో 60వ, డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మేకల అబ్బాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు...



## జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము ఎమ్మెల్యే


(గోదావరిఖని పట్టణం) (మన సాక్షి గొంతుక )గోదావరిఖని: సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం అర్జీ 1 జియం లలిత్ కుమార్ మున్సిపల్ అధికారులతో తో కలసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కైట్ ఎగిరేసి పండుగ సందడి లో పాల్గొన్నారు. నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ కేసులకు భయపడేది కాదు.



(మన సాక్షి గొంతుక) జనవరి 20,పినపాక ప్రతినిధి గద్దల నాగేశ్వరరావు.ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు కు సిట్ నోటీసులు ఇవ్వడంపై పినపాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ మండిపడ్డారు...కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తెలంగాణ రాష్ట్రమంతా చూస్తోందని తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయనమీడియాతో మాట్లాడుతూ... కేసులకు భయపడితే బీఆరచవతీతీచస్ పార్టీ ఉండేది కాదని అన్నారు. నాయకులకు కేసులు కొత్త కాదని తెలిపారు. కేసుల పేరుతో విచారణకు పిలవడానికే సరిపోయిందని అన్నారు.ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. విచారణల పేరుతో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఇప్పటికే సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిందని తెలిపారు...సీఎం రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెట్టినందుకే కుట్ర పూరితంగా హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారని విమర్శించారు.

## బంగారుపల్లి శివారులో చిరుత మృతి



మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 20కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బంగారుపల్లి శివార్లలో చిరుతపులి మృతి చెందటం కలకలం లేపింది. తెల్లవారుజామున స్థానికులు ద్వారా సమాచారం అందటంతో ఫారెస్ట్అధికారులు, పశువైద్యాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమాచారాన్ని సేకరిస్తున్నారు. దట్టమైన అడవిలేక పోయినప్పటికీ, ఫారెస్టు ఏరియా కానప్పటికీ అలాంటి స్థలంలో చిరుత చనిపోవడం అనుమానాస్పదంగా మారింది.చిరుత చనిపోయిన కొద్ది దూరంలో గుట్ట ప్రాంతం ఉండటం, కొద్ది దూరంలోనే మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులు ఉండటంతో చిరుత పులి అవతలి రాష్ట్రాల నుంచి కూడా తరలిరావచ్చన్న అనుమానాన్ని ఫారెస్ట్ అధికారులు వ్యక్తపరుస్తున్నారు. చిరుత పులి వయస్సు కూడా ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది. పోస్టుమార్టం అనంతరమే చిరుత మృతి కారణాలు తెలుస్తాయని ఫారెస్ట్ అధికారులు తెలియచేస్తున్నారు. ఏది ఏమైనా అనుకోని ప్రాంతంలో చిరుతపులి చనిపోవడంతో జుక్కల్ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



## ఆనారోగ్యంతో భాదపడే నిరుపేద కుటుంబాలకి అమీర్ అలిఫౌండేషన్‌సభ్యులచేయూత

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

గుర్రంపోడు మండలం: గత పది సంవత్సరాలనుండి వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవరంగంలో మిత్రులని శ్రేయోభిలాషులని ప్రోత్సహిస్తూన్న హౌస్ పెయింటర్ అమీర్ అలి స్థాపించిన అమీర్ అలి ఫౌండేషన్ లోని సభ్యులు అత్యవసర పరిస్థితి లో రక్తదానం చేస్తూ చలికాలం లో నిరాశ్రయులైన వృద్ధులకూ దుప్పట్లు అందించి సేవరంగంలో యువతకు ఆదర్శం అవుతున్నారు. గుర్రంపోడు మండలం మొసంగీ గ్రామంలో ఒక మహీళ కంటిచూపు లేక ఒంటరిగా ఉంటుంది అని ఆర్ధీక ఇబ్బంది ఉన్న మహీళకి సహాయం అందించాలని మొసంగి గ్రామ యువత ఇచ్చిన సమాచారం తో బియ్యం నెల రోజులకి సరిపడ నిత్యవసర సరుకులు కూరగాయలు ఫ్రూట్స్ అందించటం జరిగింది. అమీర్ అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలి మాట్లాడుతూ ఒక్కడితో మొదలైన సేవ నలభై మంది సమాజ సేవకుల సైన్యంగా మారడం అభినందనీయం ఒక నిరుపేద మహీళకి సహాయం కోసం మీకు తోచిన సహాయం అందించి మీ విలువైన సమయాన్ని సేవ కార్యక్రమం కోసం కేటాయించిన ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు రావులపాటీ శ్రీనివాస్ మాట్లాడుతూ మొసంగి గ్రామనికి చెందిన నిరుపేద మహీళ కుటుంబానికి 25 కేజి ల బియ్యం అందించిన గౌస్ బాబ అలాగే నెల రోజులకి సరిపడ నిత్యవసర సరుకులు అందించిన జానిపాష నేను సైతం చిరు సహాయం అందిస్తాను అని కూరగాయలు ఫ్రూట్స్ అందించిన అబ్దుల్ గఫూర్ సేవలు అభినందనీయం అన్నారు. మొసంగీ గ్రామస్తులు ఆడేపు సంతోష్ మాట్లాడుతూ అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ఆనారోగ్యంతో భాదపడుతున్నా ఒంటరి మహీళకి కి సహాయం అందించి కంటి చూపు కొల్పోయి ఆర్ధీక ఇబ్బంది లో ఉన్న మహీళకి సహాయం చేసేందుకు అమీర్ అలి ఫౌండేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కె. చంటి యాదవ్ ఆడేపు ప్రశాంత్ ఖాజ మైనుద్దిన్ రావులపాటీ శ్రీనివాస్ గౌస్ బాబా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటర్ పాత్ర చాలా కీలకమైంది



మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి20 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.మంగళ వారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..జనవరి 25 మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహణ ఉంటుందన్నారు.. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు పాత్రను బలపరచడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాల నిండిన యువత అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటరు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 20 కామారెడ్డి జిల్లా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా..మంగళవారం బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని కందర్‌పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి మున్సిపల్ కమిషనర్ షేక్ హయుమ్, తహసీల్దార్ స్థానిక మండల నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చేపట్టిన మెదక్ ఎమ్మెల్యే

## పేర్ల మార్పుతో దేశం వృద్ధిలోకి రాదు నిధులు సమకూర్చినప్పుడే అభివృద్ధి సాధ్యం



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి20** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నుంచి మహాత్మా గాంధీ గారి పేరును తొలగింపునకు నిరసనగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం హయాంలో దేశంలో స్వర్ణయుగమని, అట్టడుగు వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందించామని అన్నారు. పేద ప్రజల పాలిట కల్పవృక్షం ఉపాధి హామీ పథకం అని



పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం, బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారిందని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించి పథకంలో మార్పులు చేయడం తగదని, ఈ పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తూ పేదలకు అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఉపాధి హామీ పథకం కొనసాగింపునకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు, గ్రామసభ ఏర్పాటు చేసి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిస్ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభాకర్ రెడ్డి, అన్ని బ్లాక్,మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరశురాం గౌడ్, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, అశోక్ గౌడ్,కౌన్సిలర్స్,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు రాము,అశోక్,శ్రీనివాస్ చౌదరి, అమర్సింగ్ రెడ్డి,హరిత,మంజుల,రాజలింగం,మోహన్ నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కౌడిపల్లి నూతన ఎస్ఐ

### పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి ఎస్పి

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి20 కౌడిపల్లి** ఎస్ఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన అమర్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్న ఎస్పి గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు

# ఉత్కంఠకు తెరలేపుతున్న మెదక్ జిల్లాలో రెండు సర్పంచ్ ల ఫోరం ఎన్నిక పై చర్చ

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో రాజుకుంటున్న వైరం





**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి20** మెదక్ జిల్లాలో ఉత్కంఠకు తెర లేపుతున్న మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం పదవులు జిల్లాలో ఒకే పార్టీ నుండి రెండు జిల్లా ఫోరంలను ఎన్నుకోవడంపై జిల్లా రాజకీయాల్లో పెద్ద దుమారమే లేపుతుంది నేడు రాజకీయాల్లో ఫోరంపదవులకు డిమాండ్ పెరిగింది నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వర్గంతో ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఎన్నిక జరిగింది అధికారికంగా జిల్లా సర్పంచుల ఫోరం ఏర్పడ్డ తర్వాత మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో మరొక వర్గంతో జిల్లా సర్పంచుల మరొక ఫోరం ఏర్పాటు చేశారు జిల్లాలో రెండు సర్పంచ్ల ఫోరంపై జిల్లా అగ్ర నేతలు సుదీర్ఘ ఆలోచన చేయాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా వారిపైన ఉందన్నారు జిల్లా మండల ఫోరం ఇవి ప్రాతినిధ్య సంస్థలు మాత్రమే జిల్లాలో సర్పంచుల సమస్యలు ఏవైనా తలెత్తినప్పుడు పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం వేదిక నుండి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది గ్రామ అభివృద్ధి సమస్యలు కావచ్చు సర్పంచులకు వివిధ కారణాల వల్ల ఏర్పడే సమస్యలకు ఈ జిల్లా ఫోరం అనేది ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక పరిష్కార వేదిక జిల్లా ఫోరం పదవులపై నెలకొన్న సమస్యకు పరిష్కార దిశగా రాష్ట్ర సర్పంచ్ల ఫోరం సంఘ నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలనేది నాయకుల మరో వాదన ఈ సమస్యపై సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యవర్గం తక్షణమే స్పందించి పరిష్కారానికి దారి చూపాలని మరికొందరీ నాయకుల వాదన జిల్లాలో నాయకులంతా ఐక్యమత్యంగా కలిసికట్టుగా ఉండి ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఉండేలా చూడాలన్నది పార్టీ కార్యకర్తల ఆకాంక్ష అని తెలిపారు మెదక్ జిల్లాలో కొన్ని నెలల నుండి కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలికగా ఏర్పడి జిల్లాలో కొంతమంది అగ్ర నేతలు ఒకవైపు మరి కొంతమంది అగ్ర నాయకులు మరోవైపు పార్టీలో నాయకుల మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నప్పటికీ కాలక్రమమైన ఒకదాని తర్వాత ఒకటి వరుసగా సమస్యలు తెరపైకి వస్తున్నాయి అందులో భాగంగా ఒకటి డిసిసి అధ్యక్షుని పదవి విషయంలో నేడు పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జిల్లా సర్పంచ్ల ఫోరం మరోసారి తెరపైకి వచ్చింది ఒకే పార్టీలో నాయకులు వర్గాలుగా ఏర్పడడం వలన సమన్వయ లోపం కచ్చితంగా ఉంటుంది అదేవిధంగా జిల్లాలో అభివృద్ధి కూడా కుంటుపడుతుంది జిల్లాలో పార్టీ క్యాడర్ ను కాపాడుకునే అంశంలో నిర్లక్ష్య వైఖరికి దారితీస్తుందన్న సరికొత్త ఆరోపణలు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే జిల్లా నాయకులు కలిసికట్టుగా ఒక జట్టుగా ఉండకపోవడం అనేది గొప్ప ప్రశ్నార్థకం? మెదక్ జిల్లా కార్యవర్గంపై రాష్ట్ర కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలి గత కొన్ని నెలలుగా జిల్లా పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణిలో ఉన్న రాష్ట్ర కమిటీ పట్టించుకోకపోవడం గొప్ప దుష్పరిణామం జిల్లాలో ఎంతోమంది అగ్ర నేతలు ఉన్నప్పటికీ పార్టీలో వర్గాలు ఏర్పడటం వలన పార్టీ నాయకుల సంఖ్య పలుచబడడమే కాకుండా పార్టీ బలహీన పడటానికి పతనం అవ్వడానికి ఇలా కారణాలు కనిపిస్తూనే ఉంటాయి జిల్లా ఫోరంపై రాష్ట్ర నాయకులు తప్పకుండా ఈ సమస్య పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నది ఇరువురి వాదన మెదక్ జిల్లా నాయకుల్లో పంతాలు ఈర్షలతో పార్టీని బలహీనపరచోద్దని కార్యకర్తల ఆవేదన జిల్లాలో కాంగ్రెస్ అగ్ర నాయకుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ వర్గాలుగా ఏర్పడటం వలన బలహీనపడి పార్టీ నాయకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలి కానీ నాయకులు పంతాలు పట్టింపులు బేషాజాలకు తావు లేకుండాలేకుండా కలిసికట్టుగా కృషి చేయాలి జిల్లా అగ్ర నాయకులు ఒక వర్గం అయితే మరో అగ్ర నాయకుల వర్గంలో మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రభుత్వ కార్యకలాపాల్లో రెండు వర్గాలు ఒక వేదికపై ఉండకపోవడమనేది. గమనార్హం రాజకీయాల్లో ఇదొక వివాస్పదమైన దృశపర్ణామమే జిల్లాలో పార్టీలో ఈ రెండు వర్గాల వలన అనేక సమస్యలకు పునాది అవుతున్నాయి అధిష్టానం మేరకు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది వర్గాలుగా ఏర్పడ్డ నాయకుల వల్ల జిల్లా వ్యాప్తంగా సందిగ్ధంలో పడ్డ కార్యకర్తలు పార్టీలో ఈ రెండు వర్గాలు ఒకటి కానంతవరకు ఒకదాని వెంట మరొకటి సమస్యల వలయంగా మారుతుంది అంటున్న పార్టీ నేతలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్న మెదక్ జిల్లా లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు గత ప్రభుత్వం ముఖ్యంగా నిర్లక్ష్యం వ్యవహరించిన పథకం నూతన రేషన్ కార్డుల ఊసే ఎత్తని గత ప్రభుత్వ వైఖరి చాలా పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రజలకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల పాత్ర విఫలం అయితుందని చెప్పవచ్చు జిల్లా లో రెండు సర్పంచుల ఫోరమ్ ఎన్నికపై వాడి వేడిగా చర్చలు జరుగుతున్నాయి జిల్లా పెద్ద నాయకుల పంతలు ద్వేషాలు పార్టీ ప్రమాదంలోకి వెళ్లిపోయే అవకాశాలకు దారితీస్తుంది అందరూ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యమత్యంగా అన్ని విషయాల్లో పార్టీని బలోపితం చేయడానికి సమన్వయంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో ప్రజాసేవలో ఉన్నప్పుడు నాయకులను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారు నాయకులు ప్రజలను అదమరిస్తే మాత్రం అడ్రస్ గల్లంతు అయ్యేలా రాజకీయ గుణపాఠాలు కూడా ప్రజల నుండి ఎదుర్కోవాల్సిన దుష్పరిణామాలు కూడా చూడాల్సి వస్తుంది



# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షిండే

**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 20మద్నూర్** మండలం బి ఆర్ స్ బి ఆర్ స్ పార్టీ పట్టణ అధ్యక్షులు,కంచిన్‌వార్ హన్మాండ్లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మంగళవారం మద్నూర్ లోని వారి నివాసానికి వెళ్లి హన్మాండ్లు ను పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పాకల్ విజయ్, క్రిష్ణ పటేల్, పండిత్ రావు పటేల్, మాజీ సర్పంచ్ సురేష్, బి ఆర్ స్ కార్యకర్తలు వున్నారు.

### ప్రజలను సురక్షితంగా ఇంటికి చేర్చడమే

# మా లక్ష్యం: ఎస్సై దేవేందర్




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి: జనవరి 20: (మన సాక్షి):** వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్సై దేవేందర్, తహసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శంకర్‌పల్లిలోని తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రభుత్వ ఆఫీసులలోకి రావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం



**(రామగుండం పట్టణం ),(మన సాక్షి గొంతుక)** అంతర్గాం మండలం రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ లు అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యుజెఐ నేతలను కలిశారు. ఇప్పటివరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యుజేఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యుజేఐ నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు. డబ్ల్యుజేఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చాయన్నారు. తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డబ్ల్యుజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర మండలం దెందుకూరు గ్రామంలో గల శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరంలో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో యూ కె స్వచ్ఛంద సంస్థ,కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణంరాజు కుమార్తె ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్న పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు,ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉంది వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్దా చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు,సమయం పడుతుంది కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని,సూర్య విక్రమాదిత్య,కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ,గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం..



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :** మంచిర్యాల జిల్లా రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం అనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్అలైవ్” కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఆటో,లారీ డ్రైవర్లు మరియు వాహన యజమానులకు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమని తెలిపారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావాన్ని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్టీఓ గోపీనాథ్,పోలీస్ అధికారులు, డాక్టర్లు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.


# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:** సైబర్ నేరాలు పైన అప్రమత్తతే సరైన ఆయుధం అని సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ అన్నారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు సైబర్ నేరాల పైన నల్లగొండ సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో ఈ రోజు గుర్రంపోడు మండలం, నల్లగొండ జిల్లాలోని గ్రావీ మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే నష్టాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే నకిలీ జాబ్ ఫ్రాడ్‌లు, ఓటీపీ (ఒూ) షేరింగ్ ద్వారా జరిగే మోసాలు వంటి అంశాలపై డీ4సీ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తెలియని లింకులు క్లిక్ చేయరాదని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదని, సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ ఎస్.ఐ బి. రాజు, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి...




**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :** మంచిర్యాల జిల్లామున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్నుం డి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవశకం ఆధ్వర్యంలో పోటీ పరీక్ష నిర్వహణ




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలంలోని నవశకం వ్యవస్థాపకులు మేకల రమేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోటీ పరీక్షను స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ మురళీమోహన్ విచ్చేసి పోటీ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదగాలంటే పోటీ పరీక్షలే ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థుల భవిష్యత్తులో తీర్చిదిద్దేలా పోటీ పరీక్షలు ఉంటాయని అందులోనూ నవశకం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షకి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేయడంపై ఆయన వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ను అభినందిస్తూ ఇప్పుడు కాకుండా నడుస్తున్న కాలంలో కూడా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులకు పెట్టి విద్యార్థుల యొక్క మనస్తత్వాన్ని మనోధైర్యాన్ని పెంచాలని పోటీ పరీక్షలు రాస్తే విద్యార్థులకు మంచి జ్ఞానం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ సమయాన్ని కేటాయించినందుకు పాఠశాల హెచ్ఎం కి అభినందనలు తెలియజేస్తూ రాబోయే కాలంలో కూడా ఇలాంటివి కార్యక్రమాలు ఎన్నో చేస్తామని మాకు సహకరించగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు,కోట జయరాజు,కొమ్ము శీను, నవశకం సభ్యులు సక్కుర్తి ముత్యాలరావు, సక్కుర్తి వెంకటేష్,దేవరకొండ సుధాకర్,రాజేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ...




మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ : మంచిర్యాల జిల్లా లోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల విద్య సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ఆన్ లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం.7331170790 లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి. తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపల్ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావుకు నోటీసులపై బీఆర్ఎస్ నిప్పులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టాయి. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు నాగలవంచ తిరుపతిరావు రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగలవంచ తిరుపతిరావు మాట్లాడుతూ"కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అసెంబ్లీలో ప్రజా గొంతుకగా నిలుస్తున్న హరీష్ రావును ఎదుర్కోలేక, అక్రమ నోటీసులతో భయపెట్టాలని చూడటం హేయమైన చర్య అని ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరు తక్షణమే హరీష్ రావుకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన కుంటుపడిందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు తెరలేపిందని ధ్వజమెత్తారు. హరీష్ రావు లాంటి నిఖార్సైన నాయకుడికి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రహదారిపై బైఠాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులను సర్దిచెప్పారు.

# రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



CHINTHAKUNATA SAI KUMAR SINGIDI SHANKARAIAH KADAKUNTLA JAGADESHWAR

మన సాక్షి గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి// రమాపతి రావు రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం నూతన ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడుకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు, సింగని శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్, కళ్ళెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి, కనికరపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పాత్రికేయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గసభ్యులు ఎన్నికకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇప్పటివరకు అధ్యక్షులుగా వ్యవహరించిన వాసర రవి నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ప్రజల తరపున ప్రశ్నించే వారిపై

# కాంగ్రెస్ కుట్ర



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):మాజీమంత్రి హరీష్ రావుకి నోటీసులు ఇస్తే తెలంగాణ సమాజం అంత కదిలి వస్తుందని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల యూత్ ఉపాధ్యక్షులు రంగయ్య గారి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మంగళవారం మాట్లాడుతూ ఎన్ని కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి అవినీతిపై హరీష్ రావు ప్రశ్నిస్తూనే ఉంటారు. రేవంత్ రెడ్డి నీ పిట్ట బెదిరింపులకు కేసీఆర్ సైనికులు భయపడరు. హరీష్ రావు గారి వెంట యావత్ తెలంగాణ సమాజం ఉంది. నువ్వెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. నీ అవినీతిని బయటపెడుతూనే ఉంటాం, నిన్ను నిలదీస్తూనే ఉంటాం అని హెచ్చరించారు.



# సాయి కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (టిఎస్ఎస్ఓ) చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సాయి రెడ్డి తన స్వయంకృషితో ప్రజలలో పేరు తెచ్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ.. పిలవగానే వెంటనే స్పందించి స్కూల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా ముందు అడుగులు వేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియజేస్తూ.. ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎప్పుడూ ఇలాగే ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

# గ్రామ పంచాయితీ సర్పంచులకు శిక్షణ తరగతులు....



(మన సాక్షి గొంతుక)జనవరి 20,పినపాక ప్రతినిధి–గద్దల నాగేశ్వరరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సర్పంచులకు ఇస్తున్న శిక్షణ తరగతులు. ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం.. పంచాయితీ అభివృద్ధి కోసం.. పాలన విధానాన్ని అవలంభించడం కోసం.. పంచాయితీ ప్రజలకు సుపరిపాలన అందించుటకొరకు సోమవారం నుండి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇచ్చే సర్పంచ్ శిక్షణ తరగతులకు రెండోవరోజు హాజరైన మణుగూరు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీ సర్పంచులు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. నాడు చదివిన చదువు వల్ల వ్యక్తిగతంగా ఎవరికి ఉపయోగ పడకపోవచ్చు ఏమోగాని, నేడు సర్పంచ్ గా గెలిచి ప్రజలకు, గ్రామ పంచాయితీ అభివృద్ధికి సేవ చేసే అదృష్టం ఒక వరంలా వచ్చింది. ఈ యొక్క అదృష్టాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మా వంతు సహాయ సహకారాలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ యొక్క శిక్షణ తరగతులకు హాజరై మరెంతో అభివృద్ధి కి పంచాయితీ రాజ్ చట్టాలకు నిబంధనలకు లోబడి పని చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపిఓ జి ముత్యాలరావు (ట్రైనింగ్ మాస్టర్), మణుగూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కలబోయిన మాధారావు (సమితి సింగారం), విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కూనవరం సర్పంచ్ ఏనిక స్వేత, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ జంపేశ్వరి, లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్, కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, గుట్టమల్లారం కారం పూజిత, తోగ్గుడెం మడకం క్రిష్ణ, పగిడేరు సర్పంచ్ కుంజ శ్రావణ్ కుమార్, సాంబాయిగూడెం సర్పంచ్ చిడెం ఉషారాణి, దమ్మక్కపేట సర్పంచ్ మడి స్వరూప, తిర్లపూరం పాయం చిట్టెమ్మ, రామనుజారం సర్పంచ్ కాలం కల్పన తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలు కేఎల్ఆర్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాయకులతో లక్ష్మారెడ్డికాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారు చెప్పారు. ఎస్సీ , ఎస్టి , బీసీ, మైనార్టీ వర్గాలకు వచ్చే జిహెచ్ఎంసి/ ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని... అందుకు సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:)మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ లో గల బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని తెలిపారు. గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ....పార్టీకి బలంగా నిలవాలని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో యువత కీలకం:

## శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర కీలకమని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ లో అలైవ్ - అరైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేవారు విధిగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, ర్యాష్ డ్రైవింగ్ చేసినా పరిమితి సంఖ్యకు మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకున్న హెల్మెట్ ధరించకున్న, చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్, ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ఉద్యమకారులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు కప్పాటి పాండురంగారెడ్డి




( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కి, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.



# జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ..భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మండల నాయకులకు కరపత్రాలు అందజేసి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువును జాగృతపరచి శనివారం నాడు జరగబోయే ధర్మరక్షణ సభకు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ అధ్యక్షులు మాధవచారి, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో రెండోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లిలో రెండోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి నివాసంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి బిజెపి నుంచి, బుల్కాపూర్ కు చెందిన బానూరు కృష్ణ కాంగ్రెస్ నుంచి, సింగాపూర్ కు చెందిన ఎర్రోళ్ల సంజీవ, సతీష్ రెడ్డి బిజెపి నుంచి, రాజేందర్ బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి, సబితా ఇంద్రారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసుకుంటేనే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు. పార్టీలోకి వచ్చిన ఇతర పార్టీల నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ ఏఎంసీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నారాయణ, మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, న్యాయవాది ఉపేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్, మల్లేశం, నాయకులు అశ్విన్ రెడ్డి, నారాయణ, శేఖర్ రెడ్డి ఉన్నారు.

# తొర్రూరు పట్టణంలో పలు కమ్యూనిటీ భవనాలు ప్రారంభం...

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



మన సాక్షి గొంతుక /తొర్రూరు జనవరి 20.తొర్రూర్ పట్టణంలో పలు కమ్యూనిటీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. 13వ వార్డులో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవనం,పదో వార్డులో 20 లక్షలతో నిర్మించిన పద్మశాలి కమ్యూనిటీ భవనము రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన ధోబి ఘాటు, 35 లక్షలతో నిర్మించిన గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ , వివేకానంద యువజన సంఘం కమ్యూనిటీ భవనం, 15 లక్షల రూపాయలతో నిర్మించిన నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనము,7వ వార్డ్ లో45 లక్షలతో రిటైర్డ్ ఉద్యోగుల కమ్యూనిటీ భవనము, ఆరో వార్డులో షెడ్యూలు కులాలకు సంబంధించి కోటి రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ భవనములను పట్టణ ప్రజలు, అధికారుల సమక్షంలో కమ్యూనిటీ భవనాలను ప్రారంభించి ఆయా సంఘాల బాధ్యులకు బాధ్యతలు అప్పగించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తొర్రూరు పట్టణమును అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేస్తానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, పోనుగోటి సోమేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినగా సురేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,తూనం శ్రావణ్, బసనబోయిన రాజేష్, కాంట్రాక్టర్ చిదిరాల చంద్రయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పుట్టినరోజు వేడుక





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మంద శ్రీను లక్ష్మి దంపతుల ముద్దుల మనవడు మంద అభిషేక్ పుట్టినరోజు వేడుక తల్లిదండ్రులు మంద వెంకటేష్ –హేమలత కుటుంబ సభ్యులు బంధుమిత్రుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన సాక్షి గొంతుక రిపోర్టర్ మధిర ఇంచార్జ్ మంద అశోక్,పాస్టర్ జాకోబు,తెళ్ళూరి రమేష్, తోటపల్లి జయరాజు,ఇస్తారు, కొండా తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ హస్తం గూటికి

మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 20 బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ తో సహా 200 మంది కాంగ్రెస్ లో చేరిక సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని మెజారిటీ స్థానాలు గెలిచి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామన్నారు. తూప్రాన్ మున్సిపల్ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ టిఆర్ఎస్ పార్టీ నుండి నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.. ఆయనతోపాటు రెండో వార్డుకు సంబంధించిన 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, శ్రీనివాస్, రాముని గారి శ్రీశైలం గౌడ్ నాగరాజుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, కోడిప్యాక నారాయణ గుప్తా, దీపక్ రెడ్డి, కొక్కొండ శ్రీధర్ రెడ్డి, మోత్కు దుర్గాప్రసాద్, దుర్గం నగేష్, ఉమర్, అనిల్, నర్సింగరావు, రాము, నాగరాజు యాదవ్, నవీన్, దుర్గేష్, నరసమ్మ, వినయ్, అభిరామ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం ఎమ్మెల్యే 23వడివిజన్ బెంద్రం సునీత రాజిరెడ్డి ఆధ్వర్యంలో



(గోదావరిఖని పట్టణం)(మన సాక్షి గొంతుక) గౌతమ్ నగర్ రామగుండం కార్పొరేషన్ ఏరియా బిజెపి నుండి కాంగ్రెస్ లోకి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది డాక్టర్ వెంకటేష్, అలాగే పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెనుగొండ మల్లేష్ కూడా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అలాగే యువజన నాయకుడు గట్ల రాజు వారికి కూడా కండువగప్పి పార్టీలోనికి ఎమ్మెల్యే ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా 23వ డివిజన్ సునీత రాజిరెడ్డి గెలుపు కోసం పని చేస్తామని ఎమ్మెల్యే మాట ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే రాజిరెడ్డి కృతజ్ఞతలు చేశారు




# గ్రామ సమాఖ్య మహిళల జీవనోపాధికి ముందడుగు

# సంత నిర్వహణకు తీర్మాన పత్రం

తిరుమలాయపాలెం, జనవరి 20 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని డ్వాక్రా గ్రామ సమాఖ్య మహిళల జీవనోపాధి అభివృద్ధి లక్ష్యంగా భవన నిర్మాణానికి కాళీ స్థలం కేటాయించడంతో పాటు సంత నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ, ఎంపీడీఓ సిలార్ సాహెబ్ కు తీర్మాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భవన నిర్మాణానికి కాళీ స్థలం కేటాయిస్తే మహిళలు తమ వృత్తిని మరింత విస్తృతంగా కొనసాగించగలరని, తద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని వివరించారు.తీర్మాన పత్రాన్ని స్వీకరించిన "ఎంఆర్ఓ" డ్వాక్రా మహిళల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, కాళీ స్థలం కేటాయింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, గ్రామ సెక్రెటరీ నిఖిల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోళ్ళ వెంకట్రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసీపీ ఐపీఎస్ వసుంధరా యాదవ్ ఆధ్వర్యంలో, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం.



సత్తుపల్లి జనవరి 20 మన సాక్షి న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గం లోని,కల్లూరు సబ్ డివిజన్ ఏసీపీ ఐపీఎస్ వసుంధరా యాదవ్ ఆధ్వర్యంలో అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపారు. కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, జూదంపై కఠినమైన, నిరంతర పోలీసు చర్యలను ఆమె పర్యవేక్షించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, ఈ నెలలో సత్తుపల్లి పోలీసులు విశ్వసనీయ సమాచారం మరియు చురుకైన క్షేత్రస్థాయి నిఘా ఆధారంగా విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ల ఫలితంగా: 77 మంది వ్యక్తులను పట్టుకుని బైండోవర్ చేశారు.సంబంధిత చట్టపరమైన నిబంధనల కింద,17 కేసులు, నమోదు చేశారు. 61,285,నగదు స్వాధీనం చేసుకున్నారు.12 కోళ్లు, 6 పదునైన ఆయుధాలు, 50 మోటార్ సైకిళ్లు, 28 సెల్ ఫోన్లు, పందెం స్లిప్‌లు మరియు జూద సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పలు అక్రమ జూద స్థావరాలను గుర్తించి మూసివేశారు. మెరుగైన నిఘాలో భాగంగా, అనుమానిత ప్రదేశాలను, అటవీ మరియు సరిహద్దు ప్రాంతాలతో సహా, పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరా నిఘా ఉపయోగించారు, ఇది సకాలంలో గుర్తించడానికి మరియు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించింది. గ్రామీణ గ్రామాలు, పట్టణ ప్రాంతాలు మరియు అటవీ-సరిహద్దు ప్రాంతాలలో ఈ ఆపరేషన్లు సజావుగా జరిగాయి. ఇది ప్రజా శాంతికి భంగం కలిగించే, చట్టవిరుద్ధమైన సమావేశాలను ప్రోత్సహించే మరియు సామాజిక బలహీనతలను ఉపయోగించుకునే కార్యకలాపాల పట్ల ఉన్న జీరో-టాలరెన్స్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ప్రత్యేక బృందాలు మరియు క్షేత్ర సిబ్బంది యొక్క వృత్తి నైపుణ్యం, అప్రమత్తత మరియు అంకితభావాన్ని ఏసీపీ సత్తుపల్లి ప్రశంసించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే ఏ ఒక్క వ్యక్తిని - నిర్వాహకుడు, పాల్గొనేవారు లేదా సహాయకులను - ఉపేక్షించేది లేదని ఆమె పునరుద్ఘాటించారు. కోడిపందాలు మరియు జూదం శిక్షార్హమైన నేరాలని ప్రజలకు మరోసారి హెచ్చరించడమైనది, పోలీసులు నిరంతరాయంగా ఈ చర్యలను కొనసాగిస్తారు. పౌరులు సమాచారాన్ని పంచుకోవడానికి ప్రోత్సహించబడ్డారు, సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. శాంతిభద్రతలను కాపాడటానికి, సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడానికి మరియు చట్టబద్ధతను సమర్థించడానికి కల్లూరు సబ్ డివిజన్ పోలీసులు కట్టుబడి ఉన్నారు.







# మేడారం జాతర కొండగట్టు లో జన జాతర

మన సాక్షి/మల్యాల ప్రతినిధి,ఎన్, శ్రీనివాస్మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. రానున్న సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేవలం తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వివేక్ స్వామి







మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి20 జిల్లాలో.మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందిరాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం నర్సాపూర్ మున్సిపాలిటీకి 157 మహిళా సంఘాలకు ,66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలిమెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులు గా హాజరయ్యారుఈ సందర్బంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారుఈ కార్యక్రమం లో భాగం గా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 157 సంఘాలకు గాను66,93,541 వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందనీ,రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం అన్నారు.నర్సాపూర్ మున్సిపాలిటీకి 66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం కల్పిస్తూ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి అని కొనియాడారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళలకు 20 లక్షలవరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక మహిళకు అందించాలన్నారు.స్వయం సహాయక మహిళా భవనం కోసం,వివిధ కమ్యూనిటీ హాల్ కోసం, మైనార్టీ శ్మశానవాటిక నిర్మాణశీ కోసం ,ఆడిటోరియం నిర్మాంకోసం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు.శాసనసభ్యుల కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని కేటాయించాలని విన్నవించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,ఆర్డీ ఓ మహిపాల్ రెడ్డి ,గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి , మెప్మ పీడి హనుమంత్ రెడ్డి ,పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ మోడల్ స్కూల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్



(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక) పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హోమ్ రవీందర్ పటేల్ చేతులమీదుగా మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు టీచర్ ఆంగోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల చదివే భవితకు వెలగనే నినాదంతో గ్రామంలో పట్టణంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా చదువుకోవాలని వారి తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు పంపించాలని అలాంటప్పుడే తల్లిదండ్రులకు వారి పిల్లలు చదువుకొని ఒక గొప్ప విద్యావంతులుగా తయారై రాబోయే కాలంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగ,వ్యాపార పరంగా ముందుకు వెళ్లగలరని అది ఒక్క విద్యతోటే సాధ్యమని పిల్లలు ఎప్పుడైతే విద్యకు దూరంగా ఉంటారో వారి తల్లిదండ్రులు విద్యకు దూరంగా పెడుతారు. ఆ పిల్లలు చెడు అలవాట్లకు, మద్యం, మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితం నాశనం చేసిన వారు తల్లిదండ్రులే అవుతారని కావున తప్పకుండా ప్రతి ఒక్క బాల బాలికలను వారి తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ బడులు ముద్దు అనే నినాదంతో ఎప్పుడు గురువు అనే ది కాకుండా ఒక అన్నలాగా తమ్ముడిలాగా ఒక తల్లితండ్రుల లాగా వారి పిల్లలను మేము చూసుకుంటామని అలాగే బుద్ధులు నేర్పిస్తామని అదే మా లక్ష్యం అంటూ ముందు సాగుతున్నామని మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆంగో త్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహసీల్దార్ మల్యాల తిరుపతి, టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గిర్దావార్లు సడెంక శ్రీమన్, గుంట రమేష్, యువకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేగుంటలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత

# ఆత్మార్పణ ప్రత్యేక పూజలు

చేగుంట, మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి20 వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన చేగుంటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారికి అభిషేకం సామూహిక కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి, నగరేశ్వర స్వామికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ కమిటీ నిర్వాహకులు తొడుపునూరి నగేష్, రాజేశ్వర్ సార్ తడుపునూరి హనుమయ్య ఎల్దీ బాలేశం, మాశెట్టి నాగభూషణం, అయిత పరంజ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, అయితే రఘురాములు,పబ్బ నగేష్,కాచం చందు, మిరపకాయల వెంకటేశం, ఎర్రం శంకర్,ఎన్ శ్రీనివాస్, టి శ్రీనివాస్,తొడుపునూరి నర్సింలు, గణేష్,మహేష్, పూర్ణచందర్, గోలి గురుమూర్తి, నర్సింలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులను హక్కున చేర్చుకొని అంగవైకల్యాన్ని దూరం చేయాలి



తిరుమలాయపాలెం, జనవరి 20 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం: మనిషి జీవితంలో అంగవైకల్యం శరీరానికి మాత్రమే పరిమితమై ఉంటుందే తప్ప వారి జీవన విధానానికి అడ్డంకి కాదని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఈఓ కామల్ల సునీల్ అన్నారు. ప్రతి ఒక్కరూ దివ్యాంగులను హక్కున చేర్చుకొని వారి లోపాలను దూరం చేసే దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన దివ్యాంగుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల జీవన విధానంపై సమాజంలోని ప్రతి ఒక్కరికీ సరైన అవగాహన ఉండాలన్నారు. బాల్య వయసులోనే మానసిక సమస్యలను గుర్తించి తగిన చికిత్స అందిస్తే సాధారణ పిల్లల మాదిరిగానే వారు ఎదగగలరని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నాయని, వారి రోజువారి జీవనానికి అవసరమైన పరికరాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామస్థాయిలో హెచ్ఈఓలు, హెల్త్ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు దివ్యాంగులను గుర్తించి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు పెన్షన్లు, ఉచిత ప్రయాణ సౌకర్యాలు, రాయితీలతో పరికరాలు అందిస్తున్నప్పటికీ అవగాహన లేక కొందరు వాటిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పిండిప్రోలు గ్రామంలో చైల్డ్ మానసిక వ్యాధి నిరోధక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న పిల్లలను ఆ కేంద్రానికి తీసుకువస్తే సరైన మార్గనిర్దేశం అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, పంచాయతీ కార్యదర్శి టి.రాము, ప్రాథమిక పాఠశాల ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రేమ్‌కుమార్, ఇందిరాదేవి, క్రాంతి, అంగన్వాడీ కార్యకర్తలు పప్పుల పూజల కేతమ్మ, సాలె విజయరాణి, మాధురి, ఆశా వర్కర్లు జ్యోతి, సుజాత, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ లో విద్యుత్ షాక్ తో రైతు మృతి





చేగుంట, మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి20 చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో తన వ్యవసాయ పనులు వద్ద విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటనరుక్మాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మేకల కాశయ్యల కిష్టయ్య (55)తనకు ఉన్న నాలుగు ఎకరాల వరకు ఉన్న వ్యవసాయ పొలములో నాటు వేశాడు. పొలం వద్ద ఉన్న బోరు డబ్బాలో విద్యుత్ సరఫరా కావడం లేదని, వేసిన వరి నాటు ఎండిపోయే అవకాశం ఉందని, బోరు డబ్బాకు సరఫరా అయ్యే పొలం గట్టు పై ఉన్న విద్యుత్ సర్వీస్ వైర్ ను పరిశీలిస్తుండగా కిష్టయ్యకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై పొలములో పడి కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య లక్ష్మి కొడుకు వేణు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇట్టి విషయమై స్థానికులు కుటుంబ సభ్యులు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తూప్రాన్ గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 20 మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రం ఐ బి గెస్ట్ హౌస్ నందు మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది సామాజిక ఉద్యమాల నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు తూప్రాన్ ఐబి గెస్ట్ హౌస్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడంజరిగింది.కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సూర్యాపేట జిల్లాలో గత రెండునెలలుగాజరుగుతున్నటువంటి కర్ల రాజేష్ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నాయకత్వం ముందంజలో ఉండాలని తెలియజేస్తూ మరి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటలో మందకృష్ణ మాదిగ ఎలాంటి ఆదేశం ఇచ్చినప్పటికీ ఎట్టి పరిస్థితిలోనూ నిర్వహించే విధంగా కార్యాచరణ ఉంటుంది. కావున విషయం అందరికీ అర్థమయ్యేలా వివరణ తెలియజేస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులుతాడేప మహేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్ ఎస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులుఏర్పుల పరమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ ప్రత్యేకంగా కొలుపుల రామస్వామి మాదిగ రుక్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గ ఎన్నిక అయినా సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అద్యక్షులు చేట్లపల్లి యాదగిరి మాదిగ జిల్లా మరియు వివిధ మండల నాయకులు జిల్లా మహిళా నాయకులు మాధవి తదితరులు శాలువాతో సన్మానం చేశారు.రాజ్యాంగం పుస్తకము కూడా ఇచ్చారు .ఎమ్మార్పీఎస్ మనోహరాబాద్ మండల అధ్యక్షులు వర్గంటి మురళి మాదిగమనోహరాబాద్ మండల్ ఎం ఎస్ పి నాయకులు బక్క శ్రీనివాస్ మాదిగఎమ్మార్పీఎస్ నిజాంపేట్ మండల్ అధ్యక్షులు శివ నూరి రామస్వామి మాదిగ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి పల్లెపాటి మాదిగ ఇట్టి కార్యక్రమానికి హాజరవడం జరిగింది.



## కొన్నే గ్రామంలో నిరుపేద కుటుంబానికి మాల

# యువసేన ఆర్థిక సహాయం

బచ్చన్నపేట:మండలంలోని కొన్నే గ్రామంలోకొద్ది రోజుల క్రితం గునిగంటి భాగ్యలక్ష్మి మరణించడంతో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న గ్రామ మాల యువసేన సభ్యులు ముందుకు వచ్చి రూ.7,500 నగదు సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి మానవీయతతో అండగా నిలవడం అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల కమలాకర్, 9వ వార్డు సభ్యులు చెవుల కల్పన ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు చెవుల కుమారస్వామి, మాల యువసేన నాయకులు చెవుల రాజేష్, వంగపల్లి అశోక్, చల్ల బాబు, కొరిమి రాజు, చెవుల భాస్కర్, జవ్వాజి నరేందర్, కనకరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత

## వహించాలి:సత్తుపల్లి ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి.






సత్తుపల్లి, జనవరి 20, మన సాక్షి న్యూస్:'అరైవ్ అలైవ్' అనేది కేవలం నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని సత్తుపల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు. సత్తుపల్లిలోని లారీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం జరిగితే ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగమే ప్రధాన కారణాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆధారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు తమపై ఉన్న బాధ్యతను గుర్తించి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాలని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని హెచ్చరించారు."మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు" అనే విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ రోడ్డు భద్రతా అవగాహన×వీ+-20260120-ౌూ0049కార్యక్రమాలు సత్తుపల్లి పరిధిలోని రద్దీ ప్రదేశాలు, ప్రధాన కూడళ్లతో పాటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ గా క్రాంతి కుమార్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావు నియామకం.



సత్తుపల్లి జనవరి 20 మన సాక్షి న్యూస్:ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ తీగల క్రాంతి కుమార్ ను ఐఎన్టియుసి సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా , సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావును నియమిస్తున్నట్టు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు , కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. క్రాంతి కుమార్ , కోటేశ్వర్ రావులు తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ మరియు కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.